




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 19 ఆగస్టు 2025 పేజీలు 8


## బోట్స్ క్లబ్ ఖాళీ స్థలంలో శ్రీసర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃశ్రీ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని సోమవారం బోట్స్ క్లబ్ ప్రక్కనగల ఖాళీ స్థలంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు విక్రమార్క భట్టి,పి.సి.సి. అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్‌లతోకల్సి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వర్‌రావు, వాకిటి శ్రీహరి,జూపల్లి కృష్ణారావు,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి,మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఏమ్మెల్యేలు, ఏమ్మెల్సీలు,కార్పొరేషన్ల చైర్మన్లు,బి.సి. సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,హెచ్.ఎం.డి.ఏ. కమీషనర్ సర్ఫారాజ్ అహ్మద్,ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి,బి.సి.సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాధికారం కొరకు పాటుపడిన

# మహానుభావుడు పాపన్న గౌడ్...

▶▶ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి.... ▶▶ ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మియాపూర్ ఆల్విన్ కాలనీ పాపన్న చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, గౌడ సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పిచారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలు ఏకం చేసిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు.సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం కావాలని పోరాడిన యోధుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ప్రతి ఒక్కరు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగు జాడల్లోనే నడవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీ నారాయణ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్ , యూత్ కమిటీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్,నాయకులు కరుణాకర్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్, సురేష్ గౌడ్, రాములు గౌడ్, యాదగిరి గౌడ్,దాత్రి నాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అనిల్ కుమార్ గౌడ్ ,మురళి, ఏకాంత్ గౌడ్, చింత కింది రవీందర్, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, విద్య కల్పన ,సత్తార్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల మధ్య అవగాహన లోపం వల్లే సమస్యలు

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అధికారుల మధ్య అవగాహన లోపం వల్లే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ అన్నారు. ఆదివారం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని మధురపురి కాలనీ రోడ్డు నెంబర్ రెండు కు సంబంధించిన వర్తకులు వినతి మేరకు స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ చే కలిసి పర్యటించడం తెలిసిందే. దానిలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులచే సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో

# జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 152 విన్నపాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి’ కి మొత్తం 152 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 55 విన్న పాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో కలిపి మొత్తం 97 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 44, సికింద్రాబాద్ జోన్ 18 , శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ 8, చార్మినార్ జోన్ లలో 7 , ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సి ఈ సహదేవ్ రత్నాకర్, అడిషనల్ కమీషనర్ లు వేణుగోపాల్ సత్యనారాయణ, పంకజ,మంగతాయారు, సుభద్ర, అదనపు సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్ , రంజిత్ , డిప్యూటీ సి ఈ ఓ లు సంపద ,పనస రెడ్డి, పి వి రావు, ఈ ఈ లు పి వి రవీందర్ రాజేశ్వర్ రావు మమత, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, జాయింట్ కమీషనర్ లు మోహన్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
19 ఆగస్టు 2025

# కార్వాన్‌కు చెందిన బల్దియా టౌన్ ప్లానింగ్ రిటైర్డు అధికారి కామ్రేడ్ వి. ప్రభాకర్ మృతి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ప్రాంతానికి చెందిన కామ్రేడ్,బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారి వి. ప్రభాకర్ (72) ఆదివారం రాత్రి తన స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో ఆయన నివాసం ప్రాంతంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణ వార్తను విన్న పార్టీ నేతలు,కార్యకర్తలు, స్థానికులు,ఆత్మీయులు,బంధు, మిత్రులు తీవ్ర షాక్‌కు గురి అయ్యారు. పలు దశాబ్దాల పాటు నిరంతరం ప్రజా ఉధ్యమాల్లో నేరుగా పాల్గొని,ప్రజల,కార్మికుల సమస్యలపై పోరాటం చేసి,అందరి ఆదరణను చూరగొన్న నేత వి. ప్రభాకర్ లేకపోవడంపట్ల పలువురు కన్నీటి పర్యంతంకు గురిఅయ్యారు. కామ్రేడ్ వి. ప్రభాకర్ 1969నుంచి పలు ఉధ్యమాల్లో ఎంతో కీలక పాత్రను పోషించిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు. కార్వాన్ నియోజకవర్గంనుంచి ఆయన పార్టీకి కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టి కీలక పాత్రను పోషించారు. అనంతరం పార్టీ ఆధీష్టానం ఆయనను నగర కార్యవర్గ సభ్యులుగా తగిన బాధ్యతలు అప్పగించింది. అట్టి బాధ్యతలను ఎంతో చిత్తశుద్ధిగా నిర్వహించి,అటు పార్టీ దృష్టిలో, ఇటు ప్రజల్లో ఎంతో పేరును సంపాదించుకున్నారు. వి.ప్రభాకర్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి,పలుమార్లు జైలు జీవితాన్నికూడ అనుభవించారు. పేద,మధ్యతరగతి ప్రజల హక్కుల సాధనలో,కార్మికులకు తగిన న్యాయం చేకూర్చడంలో ఆయన ఎంతో కీలకమైన పాత్రను పోషించారు.

### రాంసింగ్‌పురాలోని గణేష్ ఘాట్‌లో అంత్యక్రియలు-నివాళులు అర్పించిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతలు

బల్దియా రిటైర్డు అధికారి,కామ్రేడ్ వి. ప్రభాకర్ (72) పార్థివ దేహానికి సోమవారం మధ్యాహ్నం రాంసింగ్‌పురాలోని గణేష్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంద్రోని కార్వాన్‌లోని వి. ప్రభాకర్ నివాసంనుంచి బయలుదేరిన అంత్యక్రియల ఊరేగింపు కార్వాన్ పురవీధులగుండా రాంసింగ్‌పురాలోని గణేష్ ఘాట్‌కు చేరుకుంది. ఈ అంత్యక్రియల ఊరేగింపులో మాజీ మంత్రి టి. పద్మారావుగౌడ్, ఏమ్మెల్యేలు,మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాష,సి.పి.ఐ. పార్టీ వి.ఎస్. బోస్, నగర కార్యదర్శి స్టాలిన కార్వాన్ నియోజకవర్గం పార్టీ సీనియర్ నేతలు వాసం కుమార్,జహంగీర్ సాగర్,హనుమంత్‌రావు, బాలయ్య యాదవ్,సీమల శంకర్,బాబూరావు,చెన్న గోవింద్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు,వివిధ కుల సంఘాల నేతలు,బస్తీవాసులు,అభిమానులు,బంధు,మిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, వి. ప్రభాకర్ పార్థివ దేహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

# అన్నదాన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన శివ భక్తులు...





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పురానాపూల్ శివాలఘాట్‌లోని చారిత్రాత్మకమైన శివాలయంలో ప్రతి ఏటా శ్రావణ మాసం "ఆర్తీ భజన మండలి" ఆధ్వర్యంలో పూజలు అత్యంత వైభవంగా నిర్వాహకులు నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా సోమవారం 41వ ఏడాది శ్రావణ మాసం చివరి సోమవారం రోజు కావడంతో ఆలయంలో ఉదయంనుంచి ఆలయ నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి సోమవారం భక్తులకు నిర్వాకులు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో, ఈ అన్నదాన కార్యక్రమానికి వివిధ బస్తీలనుంచి సుమారు 25వేలమంది భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ పూజ కార్యక్రమానికి కార్పొరేటర్లు సున్నం రాజ్‌మోహన్,లాల్‌సింగ్,దర్శన్,మాజీ కార్పొరేటర్ జి. ముఖేష్ సింగ్,కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మున్వర్,గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్,కమాటిపురా పోలీస్ స్టేషన్‌నుంచి డి.ఐ.,ఎస్.ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ పూజ అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు టి. కృష్ణ,చున్ను భాయ్,రాంచందర్,రమేష్,సునీల్, ప్రహ్లాద్,అర్జున్ భాయ్, ఆశోక్, నందేష్, సుభాష్,లక్ష్మణ్‌లు ఎంతో శ్రద్ధ భక్తిభావంతో, భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తమవంతు విశేషమైన సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు ఘన్‌శ్యామ్ భక్తులకు భక్తి గీతాలు వినిపించి,వారిని భక్తితన్మయత్వంలో ముంచేత్తారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాష్ట్రపతి ఆమోదించాలి

- ఏబీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ను గవర్నర్ ఆమోదించవలసిందే
- ఏబీసీల పట్ల కాంగ్రెస్, బీజేపీ లకు చిత్తశుద్ధి లేదు
- కేంద్రంపై ఒత్తిడి పెంచడంలో కాంగ్రెస్ ఎంపీ లు విఫలం
- ఏ ఆమ్ ఆద్మీ పార్టీ "చలో రాజ్ భవన్" అడ్డుకున్న పోలీసులు, పరిస్థితి ఉద్రిక్తత, అరెస్టులు
- ఏ9వ షెడ్యూల్లో చేర్చడానికి కొర్రీలు పెడితే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి రాజకీయ సమాధి తప్పదు
- బీసీ లకు సామాజిక న్యాయం దక్కాలంటే 42% రేజర్వేషన్లు అమలు చేయవలసిందే
- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్




సోమాజిగూడ/మేజర్ న్యూస్:స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాష్ట్రపతి ఆమోదించాలని అలాగే ఈ బిల్లులను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ రాష్ట్రంలోని బీసీ లకు సామజిక న్యాయం దక్కేలా చూడాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాష్ట్రపతి ఆమోదించాలని, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్, రాజ్ భవన్ వద్ద సోమవారం ఆమ్ ఆద్మీ పార్టీ "చలో రాజ్ భవన్" కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆప్ శ్రేణులు ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ రాజ్ భవన్ వైపు దూసుకరాగా, పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తత దారితీయగా, బలవంతగా పోలీసులు వారిని అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు తెలంగాణ శాసనసభ ఆమోదించి, గవర్నర్ ద్వారా రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం జరిగిన రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. 100 వందమంది ఉన్న కాంగ్రెస్ ఎంపీలు ఈ సమస్యపై పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడంలేదని అయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ను ఆమోదించే అధికారం గవర్నర్ కు ఉన్న, అది చేయకుండా రాష్ట్రపతికి పంపించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. బీజేపీ కపట నాటకంలో భాగంగానే గవర్నర్ రాష్ట్రపతికి పంపించాడని, బీసీ లకు 42 శాతం రేజర్వేషన్లు పై బీజేపీ ద్వంద వైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు. బీజేపీ కేంద్ర మంత్రులు, నేతలు 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడంలేదని అయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పంపిన బిల్లులను కల్పించాలని అయన డిమాండ్ చేసారు. 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, బీసీలకు రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రంలో భూకంపం సృష్టిస్తామని డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి. మజీద్. డా. అన్సారీ, అబ్దుల్ ముక్తధీర్, జావేద్ షరీఫ్, సుధారాణి, రమ్యగౌడ్, జె. నాగరాజ్ , రాకేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## అధికారుల మధ్య అవగాహన లోపం వల్లే సమస్యలు

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆట గల్లీ లో దాదాపు 45 రోజుల క్రితం నూతన రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం రోడ్డు తవ్వడం జరిగింది.ఇప్పటికీ ఎక్కడ ఉన్న పనులు అక్కడే ఉండడం వల్ల వ్యాపారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు పనుల కారణంగా త్రవ్విన రోడ్డు స్థలంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక పొంగిపొర్లుతుందని ఆ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అధికారులు మాట్లాడుతూ,రోడ్డు క్రింద విద్యుత్తు వైర్లు ఉండడం వల్ల ఆలస్యం జరుగుతుందని, స్థానిక ఎలక్ట్రిక్ అధికారులతో మాట్లాడాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సంబధిత అధికారులకు ఫోన్ చేసి పరిస్థితులు వివరించారు. వారు సానుకూలంగా స్పందించి స్థానిక అధికారులతో కలిసి పనులు చేస్తామని తెలిపారు. అనంతరం జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతానికి వ్యాపారులకు తాత్కాలిక ఉపశమనం కలిగించాలని తెలిపారు. రోడ్డు పనుల్లో భాగంగా ఎత్తుపళ్ళులు చూసుకొని పనులు చేయలని తెలిపారు. అలాగే పక్కన ఉన్న రోడ్ల నందు కూడా మరోసారి పర్యవేక్షించి రాబోయే రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండాచూడాలని ఆదేశించారు. ఒకరికొకరు సమన్వయంతోపనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ,జీహెచ్ఎంసీ, డీ.ఈ వినయ్ కుమార్,వాటర్ వర్క్స్ ఏ.ఈ. రజిత ,ఇతర అధికారులు స్థానిక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బహుజన రాజ్యధికార పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఎన్ఆర్ఆర్ పురం సైట్ 2 గల పాపన్న గౌడ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోరబండ గౌడ సంఘం అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ ఆద్వర్యంలో జరిగిన ఈ సంబురాల్లో స్థానిక కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన ముఖ్యఅతిధిగా పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు కాసుల మహేష్ గౌడ్, పరుశరాం గౌడ్, గణేష్ గౌడ్, బబ్లు గౌడ్, జంగయ్య గౌడ్, యాదగిరి, ప్రవీణ్, రాజ్‌కుమార్, మహేందర్, సురేష్ , రాము, కాంగ్రెస్ పార్టీ నేతలు బండారి అశోక్, శివ కుమార్ గుప్త, ఆనంద్ కుమార్, దేవేందర్, రజి, ఖదీర్, చెన్నయ్య, వైజయంతి, మహేశ్వరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హవోర్త్ ఇండియా మాదాపూర్‌లో అతిపెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం



మాదాపూర్ మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాత ప్రీమియం వర్క్‌ప్లేస్ సొల్యూషన్స్ సంస్థ హవోర్త్ తన విస్తరణలో భాగంగా హైదరాబాద్ హైటెక్ సిటీలో గౌరా పల్లాడియంలో 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో అతిపెద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ప్రస్తుత తెలంగాణ షోరూమ్‌ను కొత్త ప్రీమియం లొకేషన్‌కు మార్చిన హవోర్త్, 2026 నాటికి దేశవ్యాప్తంగా 10 షోరూమ్‌లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. హవోర్త్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ హెన్నింగ్ ఫిగ్జ్ మాట్లాడుతూ, "హైదరాబాద్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో మా అచంచల నిబద్ధతకు ఈ షోరూమ్ ప్రతీక. భవిష్యత్తు వర్క్‌స్పేస్ ఎలా ఉండాలో ఇది చూపిస్తుంది" అన్నారు. హవోర్త్ ఎపిఎసి వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రావల్ మాట్లాడుతూ, "డిజైన్, సస్టైనబిలిటీ, పట్టణ అనుసంధానం సమ్మిళితంగా ఉండే ప్రదేశాన్ని మేము ఎంచుకున్నాము" అని వివరించారు. హవోర్త్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, "నేటి కస్టమర్లు కేవలం ఫర్నిచర్‌కే పరిమితం కాకుండా, సృజనాత్మకతను ప్రేరేపించే వర్క్‌స్పేస్‌ను కోరుకుంటున్నారు. అదే అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం" అని అన్నారు. హైదరాబాద్ షోరూమ్ గ్రీన్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేయబడింది. సహజ కాంతి, స్థిరమైన పదార్థాలు, ఆధునిక మౌలిక సదుపాయాలతో రూపొందించిన ఈ సెంటర్, కార్పొరేట్‌లు, డిజైనర్లు, వాస్తుశిల్పులకు ఒక ఆవిష్కరణ కేంద్రంగా ఉపయోగపడనుంది.1997లో భారతదేశంలో అడుగుపెట్టిన హవోర్త్ ప్రస్తుతం 7 షోరూమ్‌లను (అందులో 2 డీలర్-రన్ సెంటర్లు) నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా 300 మందికి పైగా నిపుణులను నియమించుకుంది. చెన్నైలో తయారీ యూనిట్, గ్లోబల్ షేర్డ్ సర్వీసెస్ సెంటర్, శ్రీపెరుంబుదూరులో కొత్త కర్మాగారం ద్వారా హవోర్త్ తన స్థిరస్థాయిని మరింత బలోపేతం చేస్తోంది.

# పేదల వైద్య సేవలకు సహకారం -ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పేద ప్రజలకు వైద్య సహకారాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకుంటున్నామని సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 31 మంది లబ్దిదారులకు దాదాఉ రూ.10 లక్షల విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ సోమవారం అందించారు. కార్పొరేటర్‌లు రాసురి సునీత, సామల హేమ, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం యాదిమరిచిన ఎమ్మెల్యే : ఆకుల సతీష్

జీడిమెట్ల మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ సుచిత్ర మార్గంలోని నర్సాపూర్ రోడ్ వద్ద ప్రస్తుతం ఉన్న 13 ఫీట్ల రోడ్డును 80 ఫీట్లుగా చేస్తామని హామీ ఇచ్చి, 56 కోట్లు శాంక్షన్ చేసినప్పటికీ పనులు ఆగిపోయాయని, దీంతో ప్రతిరోజూ వేలాది మంది వాహనదారులు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పాఠశాలకు వెళ్తున్న చిన్నారులు, ఉద్యోగస్తులు సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆకుల సతీష్ పేర్కొన్నారు. సోమవారం ఆకుల సతీష్ అతని టీం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు జిహెచ్ఎంసి కమిషనర్, ఎస్ ఆర్ డి పి అధికారులు, సంబంధిత విభాగాలకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల సమస్యల పట్ల స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని, ఇంత పెద్ద సమస్య ఉన్నా స్టీల్ బ్రిడ్జ్ పనులను ముందుకు తీసుకెళ్లే దిశగా ఆయన ఎలాంటి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోందన్నారు. ప్రజల తరఫున మేము ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రజల కోసం స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంపై వెంటనే ప్రాతినిధ్యం వహించి, పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రజల ప్రాణాలకు ముడిపడి ఉన్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా



ఆందోళన తప్పదని అధికారులు, ప్రజా ప్రతినిధులకు గట్టి హెచ్చరిక ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ సూరారం డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు, బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు పులి బలరాం, జగద్గిరిగుట్ట బీజేపీ డివిజన్ అధ్యక్షులు పున్నా రెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, చందు, వసుంధర, మురళి గౌడ్, రమేష్ యాదవ్, శివకుమార్, కీర్తి శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉర్సు ఉత్సవాలు

– సీఎస్.రెడ్డి, మాగంటి వజ్రనాథ్ చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని సలీంబాబా దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ మేరకు ఆదివారం రాత్రి జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నేత, స్థానిక కార్పొరేటర్ సీఎస్.రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాగంటి వజ్రనాథ్ విడివిడిగా పాల్గొని చాదర్ సమర్పించడంతో పాటు ప్రత్యేక ప్రార్థనలో పాలుపంచుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దర్గా నిర్వాకులు నహీం ఖాన్, ఫహీం ఖాన్ మాట్లాడుతూ గత 69 సంవత్సరాలనుండి ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నాము మా పెద్దలు ప్రారంభించిన ఈ సాంప్రదాయాన్ని మేము కొనసాగిస్తు దర్గా అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానిక బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## హమాలీ బస్తీలో ఇళ్ళ కేటాయింపులు పూర్తి చేయాలి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హమాలీ బస్తీలో సుదీర్ఘకాలంగా చేపట్టని లబ్దిదారుల ఇళ్ళ కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి పేదలకు న్యాయం చేకూర్చాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులకు సూచించారు. హమాలీ బస్తీ ఇళ్ళ లబ్దిదారులు సోమవారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పద్మారావు గౌడ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాటాల్డుతూ స్థానికుల సమ్మతితో రూపొందించిన 52మంది అర్హులైన లబ్దిదారుల జాబితాను తాము గతంలోనే అందించామని తెలిపారు. వెంటనే అధికారులు పేదలకు న్యాయం చూకూర్చాలని సూచించారు. సికింద్రాబాద్ ఆర్‌డిఓ ముషీరాబాద్ తాసిల్దార్ లను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా టెలిఫోన్ ద్వారా సంప్రదించి, పక్షం రోజుల్లో సమస్యను పరిష్కరించాలని సూచించారు.

## త్రీస్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ అష్టమి వేడుకలు.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి త్రీస్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మాష్టమి 2వ రోజు పూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పద్మారావు, నాయకుడు తీగుల్ల రామేశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొగ్గుల కృష్ణ, అసోసియేషన్ సభ్యులు చెన్నయ్య గౌడ్, భాస్కట్ రావు, సాయినాథ్, అశ్విన్, బాలాజీ పాల్గొన్నారు.

## విగ్రహ భూమి పూజలు పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్





హయత్ నగర్, మేజర్ న్యూస్: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం ట్యాంక్బండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, టీటీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ తో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు ఎస్పీ గౌడ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ మహనీయుడు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులతో కలిసి భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



హయత్ నగర్, మేజర్ న్యూస్: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ ఫేస్ వన్ లో ఏర్పాటు చేసిన పిక్ ఇట్ బాల్ ఫోర్స్ ఆయన ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఈ కొత్త అవకాశాన్ని వినియోగించుకొని, తరతరాలకు క్రీడా సంస్కృతి వారసత్వాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పికిల్ బాల్ ఫోర్జ్ యజమాని బి. మోనీష్ రెడ్డి, పరిసర కాలనీ వాసులు చంద్రశేఖర్, చీర్క నర్సిరెడ్డి, టంగుటూరి నాగరాజు, మోహన్ రెడ్డి, దామోదర్ గౌడ్, వెంకటరమణ, రాంగోపాల్, శ్రీశైలం యాదవ్, షణ్ముఖ చారి, వెంకట్ రెడ్డి మరియు బిజెపి నాయకులు సాయిరాం గౌడ్, జయతేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



గాజులరామారం మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ సర్కిల్ –25, 26లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అధికారులకు తమ అర్జీలను అందజేశారు. ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సత్వర పరిష్కారం చూపాలని దరఖాస్తుదారులు కోరారు. ఈ ప్రజావాణికి కుత్బుల్లాపూర్ సర్కిల్ –25, 26లో మొత్తం 18 దరఖాస్తులు ముట్టినవి. ఇంజనీరింగ్ 7, టౌన్ ప్లానింగ్ 5, శానిటేషన్ 3, రెవెన్యూ 1, ఎలక్ట్రికల్ 1, యూబిడి 1 దరఖాస్తులు వచ్చాయి.

# మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు...

### పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక బోనాల పర్వ దినం సందర్భంగా భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఏంఐజి కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ వారి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి , సం ప్రదాయాలకు ప్రతీక బోనాల పర్వదినం సం దర్భంగా ప్రజలందరికీ బోనాల పర్వదిన శుభా కాంక్షలు తెలిపారు. అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకొన్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునే బోనాలు నిర్వహించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, ఆదర్శ్ రెడ్డి, సత్య నారాయణ, కొండల్ రెడ్డి, మిరియాల ప్రీతమ్, సంపత్, రాకేష్ రెడ్డి, పవన్ గౌడ్ మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన పనులకు నిధులు కేటాయించాలి

### - ఖాళీ డిప్యూటీ కమీషనర్ కుర్చీకి అర్జీ సమర్పించిన కార్పొరేటర్ శ్రవణ్ - ప్రజావాణి లో కార్పొరేటర్ వినూత్న నిరసన




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి లో అధికారులు లేక పోవటాన్ని శ్రవణ్ తీవ్రంగా ఖండించారు. కొందరు అధికారులు ఫీల్డ్ వర్క్ పేరుతో పనులు ఎగ్గొటి సొంత పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రజావాణిలో ఏదో నామమాత్రంగా సమస్యలపై సంబంధం లేని, అవగాహనా లేని అధికారులను పెట్టి, మిగతా వారు తప్పించుకుంటున్నారని విమ ర్శించారు. ఖాళీ డిప్యూటీ కమీషనర్ కుర్చీ కీ అర్జీ సమర్పించిన కార్పొరేటర్ శ్రవణ్10 రోజులలో వినాయక చవితి పండుగ వస్తుందని, ఏర్పాట్లకు కావాల్సిన నిధులు ఇంకా పూర్తి స్థాయిలో మంజూరు కాలేదని, హిందూ సమాజం పైన జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ అధికారులు వివక్షత చూపుతున్నారని విమర్శించారు. నిధులు వెంటనే మంజూరు చేయకపోతే జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. పని మాత్రం సున్నా
మీటింగ్ ల పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారని, ఒకే పనికి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో, సర్కిల్ కార్యాలయంలో, కలెక్టరేట్ లో, ఇంకో చోట.. ఇంకో చోట.. ఎందుకు ఇన్ని మీటింగ్స్..? అని కార్పొరేటర్ శ్రవణ్ ప్రశ్నించారు.

## పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికే బాలోత్సవ్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : పిల్లల్లోని సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవ్ ఒక వేదికగా పనిచేస్తుందని ఇన్ మైండ్ మేనేజ్మెంట్ హెచ్ ఆర్ డాక్టర్ రవి కుమార్ వంగిపురపు అన్నారు. సంచలనా స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో బాలోత్సవ్ కార్యక్రమాన్ని కళ్యాణ్ ఆంఫిథియేటర్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవికుమార్ పాల్గొని సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు డాక్టర్ కిరణ్మయి బోనాలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలో వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసాన్ని నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి తోడ్పడు తుందన్నారు. సంచలనా స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. డా. కిరణ్మయి బోనాల గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డా. లయన్ సత్య నారా యణ, సంచలనా స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ అధ్యక్షురాలు పద్మ కళ్యాణ్ పాల్గొన్నారు.

# బాప్టిస్ట్ చర్చ్ పునః ప్రారంభం

### ప్రారంభించిన రెవరెండ్ డేవిడ్ పి గొల్లపల్లె



చార్మినార్, మేజర్ న్యూస్: చంద్రయాన్ గుట్ట నియోజకవర్గ పరిధిలోని అంబేద్కర్ నగర్లో పునర్నిర్మించినటువంటి బాప్టిస్ట్ చర్చిని రెవరెండ్ డేవిడ్ పి గొల్లపల్లె, చర్చి సభ్యులతో కలిసి పునః ప్రారంభించారు, ఈ సందర్భంగా రెవరెండ్ డేవిడ్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు యొక్క ప్రేమను అందరికీ పంచుతూ ప్రభువుకు నమ్మకంగా ఉండాలన్నారు, అనేకులకు ఈ ప్రార్థన మందిరం ఆశీర్వాదకరంగా, ఈ సందర్భంగా ఆత్మీయ మేలులు పొందే సంఘం గా ఉండాలన్నారు, సంఘం అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని టి యు సి సి ఏ జర్నల్ సెక్రెటరీ గోనె సోలమన్ రాజు అన్నారు, చర్చి సభ్యులు మధురమైన సంగీతాలతో చర్చి పునః ప్రారంభాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు, లో ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చ్ ఫలక్నుమా చైర్మన్ ఎన్. దుర్గయ్య, అడ్వైజర్ ఎస్. ప్రకాష్, ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్ మరియు సంఘ పెద్దలు చర్చి సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్పేటలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్దార్ పాపన్న బడుగు,బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని,నిజాం రాజులకు వ్యతిరేకంగా పోరాడి,ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శైలేష్ గౌడ్,ఐల సురేష్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్,రామకృష్ణ గౌడ్,గాలికల్ ప్రదీప్,పురుషోత్తం,వెంకట్ నాయుడు, మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కంజర్ల రమేష్‌కు తలసాని నివాళులు



సనత్ నగర్,మేజర్ న్యూస్:ప్రముఖ వ్యాపార వేత్త కంజర్ల రమేష్ (57) కు మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాళులు అర్పించారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కంజర్ల రమేష్ ఒక ప్రయివేట్ హాస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం జెక్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి రమేష్ పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్,ఫాజిల్,సమి ఉల్లా,జమీర్ తదితరులు ఉన్నారు.

## అదృశ్య ఆయుధంగా జియోస్పేషియల్ టెక్నాలజీ

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఇస్రో మాజీ శాస్త్రవేత్త వై.పద్మజ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆధునిక యుద్ధంలో జియోస్పేషియల్ టెక్నాలజీని 'అదృశ్య ఆయుధం'గా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ సీనియర్ శాస్త్రవేత్త, ట్రిబుల్ ఐటీ పీహెచ్ డీ స్కాలర్ వై.పద్మజ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'జియో–స్పేషియల్ ఆపరేషన్స్, రిమోట్ సెన్సింగ్ యొక్క అనువర్తనాలు' అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, జియోస్పేషియల్ సాంకేతికత శత్రు స్థావరాలు, అక్కడి భూభాగ పరిస్థితులు, నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించే ప్రణాళికలను రచించడానికి తోడ్పడుతుందని చెప్పారు. జియో భూమిని సూచిస్తుందని, స్పేషియల్ అనేది భూమిపై ఉన్న వస్తువుల రేఖాగణిత లక్షణాలను సూచిస్తుంద న్నారు. నిర్ణయం తీసుకోవడం,ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ–మౌలిక సదుపాయాల ప్రణాళిక, హిమానీనద పర్యవేక్షణ,ఎడారీకరణ,అటవీ నిర్మూలన అధ్యయనాలు,కాలుష్య ట్రాకింగ్, సరిహద్దు నిఘా, సముద్ర భద్రతలో జియోస్పేషియల్ టెక్నాలజీల కీలక పాత్రను ఆమె వివరించారు. రియల్ టైమ్ జియోస్పేషియల్ మ్యాపింగ్ ఇ–కామర్స్, ఫుడ్ డెలివరీ, రైడ్–షేరింగ్ ప్లాట్ ఫాముల వంటి ఆధునిక అనువర్తనాలకు శక్తినిస్తుందని పద్మజ తెలిపారు. లాజిస్టిక్స్ కంపెనీ లు తమ రవాణా మార్గాలను మెరుగుపరచడా నికి, ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి జియోస్పేషియల్ విశ్లేషణలను ఎలా ఉపయోగిస్తాయో ఆమె వివరించారు. 1957 నుంచి అంతరిక్ష శిథిలాల సవాళ్ల గురించి పద్మజ ప్రస్తావిస్తూ,వాటిని సరిగా నిర్వహించక పోతే, అవి భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తాయని హెచ్చరించారు. జూలై 30న శ్రీహరికోట నుంచి ఇస్రో జీఎస్ఎల్వీ–ఈ16 ద్వారా జరిగిన నిసార్ ఉపగ్రహ ప్రయోగం గురించి, మానవ జీవితాన్ని, ప్రపంచ స్థిరత్వాన్ని గణనీయం గా పెంచుతున్న ఇతర కమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల గురించి ఆమె విద్యార్థులకు విడమరిచి చెప్పారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ఈ ఆతిథ్య ఉపన్యాసం ముగిసింది. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించడంతో పాటు విద్యార్థులకు పరిచయం చేశారు.

## బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి ఘనంగా సన్మానం చేసిన శివారెడ్డి




బాలానగర్ మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ ను ఆగస్ట్ 15 రోజు గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం బాలనగర్ ట్రాన్స్ పోర్ట్ యజమాని శివారెడ్డి, నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్ కే రాజు లు ఏసిపిని ఎసిపి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్కని అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన మాట్లాడారు. ఎస్.ఐ నుండి ఏసీపీ వరకు అనేక హొదాలో అనేక ప్రాంతాలలో పనిచేసిన అనుభవంతో శాంతి భద్రతల కాపాడటం విషయంలో వెనకడుగు వేయలేదని అన్నారు. అలాగే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ శివాలయం మాజీ చైర్మన్ కుక్కల రామ ముదిరాజ్, తుల్జా భవాని, బాల్ రాజు పాల్గొన్నారు.

## నగరంలో వావన్ జ్యువెలరీని ప్రారంభించిన నటుడు విశ్వక్ సేన్, సినీ దర్శకుడు కె.వి. అనుదీప్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మాస్ కా దాస్ విశ్వక్ సేన్ సోదరి వన్మయి తన వావన్ జ్యువెలరీ షోరూంను ఫిల్మ్ నగర్ లోని రోడ్ నెంబర్ 8, సాయిబాబా మందిరం సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ వావన్ జ్యువెలరీని సోమవారం నాడు నటుడు విశ్వక్ సేన్, సినీ దర్శకులు కె.వి. అనుదీప్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.వి. అనుదీప్, విశ్వక్ సేన్ లు మాట్లాడుతూ ట్రెండ్ కు అనుగుణంగా వస్తున్న ఆభరణాలు నిత్యం కొత్తే అన్నారు. జ్యూవెలరీ డిజైనర్ వన్మయి డిజైన్ చేసిన జ్యూవెలరీ ప్రత్యేకంగా ఉన్నాయని అన్నారు. జ్యూవెలరీ డిజైనర్, జెమోలాజిస్ట్, వావన్ జ్యువెలరీ నిర్వాహకులు వన్మయి మాట్లాడుతూ ప్రతి ఆభరణం అత్యంత శ్రద్ధ, నైపుణ్యంతో రూపొందించబడుతుందని, .ఎమరాల్డ్స్ , రూబీలు, డైమండ్‌లతో రూపొందించిన ఆకర్షణీయమైన జ్యూవెలరీ కలెక్షన్లు వావన్ ప్రత్యేకత అని వివరించారు.

## యువతి అదృశ్యం



జవహర్‌నగర్, మేజర్‌న్యూస్: అక్క ఇంటికి వెళ్లుతున్నానని చెప్పి వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. సీఐ సైదయ్య కథనం ప్రకారం...జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అంబేద్కర్‌నగర్‌లోని గణేష్ మెడికల్ షాపు సమీపంలో మోర అంజలి(18) తల్లిదండ్రులతో కలిసి ఇంట్లోనే ఉంటుంది. మోర భాగ్యలక్ష్మి కనకయ్యలకు నలుగురు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. మూడవ కూతురు అంజలి ఆదివారం జగదేవ్‌పూర్ మండ లంలోని గందమల్లలో నివసిస్తున్న అక్క భవానికి పోన్ చేసి తన ఇంటికి వస్తానని తెలిపింది. ఇంటి నుంచి వెళ్లిన అంజలి గందమల్లకు వెళ్లలేదు. ఆమె కోసం బందువులు వద్ద, తెలిసిన వారి వద్ద వెతికిన ఫలితం లేకపోయింది. 6301095645 నంబర్ నుంచి గుర్తుతెలియని వ్యక్తి తన కూతురుకు తరుచూ పోన్ చేస్తూ వేదిస్తున్నారని తల్లి మోర భాగ్యలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## వనస్థలిలో వైభవంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతోత్సవం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:తెలంగాణ తొలి బహుజన చక్ర వర్తి మహారాజ్ శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ఉత్సవం వనస్థలిపురంలో వైభవంగా జరిగింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కారుడు దూసరి మధు గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఫేస్ 4 చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతోత్సవ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కె. సాయికిరణ్‌గౌడ్, టి. పూర్ణచందర్‌గౌడ్‌లు ఆర్గనైజింగ్‌లుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ క్తలు మాట్లాడుతూ బహుజనుల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, కుంచె సాయికిరణ్‌గౌడ్, గద్దం మల్లేష్‌గౌడ్, నగేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ సేవలు మరువ లేనివి

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శ్రీ సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ చేసిన సేవలు మరవ లేని వని, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో బీసీలు ఏకం కావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాముయాదవ్ అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375 వజయంతిని పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ పరిధి లోని సంజయ్ నగర్ లో జరిగిన కార్యక్రమం లో ఆమె పాల్గొని, ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆ ర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించటం జరిగిందన్నా రు. పార్యపుస్త కాలలో ఆయన జీవిత చరిత్ర ను పొందు పరిచిందన్నారు.బడుగు, బలహీ న వర్గాల వారి అభ్యున్నతికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. బీసీల అభ్యున్న తికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలు మరవలేనివని ఆమె తెలిపారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో బీసీలు అందరూ ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికారం సాధన కోసం రాజీలేని పోరాటం చేయాలని కార్పొరే టర్ మేకల సునీత రాముయాదవ్ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, కృష్ణ గౌడ్, నర్సింగ్ రావు, కిట్టు, నగేష్ నగేష్ గౌడ్,సూర్య ప్రకాశ్,భాచీ,శ్రీరామ్ యాదవ్, గణేష్ నాయక్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు

## వన్న పూక్కళ్ పుస్తకావిష్కరణ





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : ఊరత్త చింతనై రచయితల సంఘం శాఖ 17వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ప్రముఖ రచయిత గణపతి రచించిన 'వన్న పూక్కళ్' పుస్తకావిష్కరణ సభ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతి సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి రచించిన పుస్తకంలోని రచనలు మనవీయకోణంలో ఉన్నాయని తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని రచనలు రచించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 'నమ్ ఊరత్త చింతనై' మాస పత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీరామ్ చిట్స్ మేనేజింగ్ డైరెక్టర్ కెఆర్‌సీ శేఖర్, వీటీ శివ, తెలంగాణ తిరువళ్లువర్ తమిళ సంఘం అధ్యక్షుడు రాజా అంగముత్తు , ఊరత్త చింతనై సంపాదకులు ఉదయం రామ్, అధ్యక్షురాలు పద్మిని పట్టాభిరామ్, హైదరాబాద్ అధ్యక్షురాలు కవి రమతిలగం, కార్యదర్శి ఎస్. రాజు పాల్గొన్నారు.

## సిఫెల్ కాలనీలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సిఫెల్ కాలనీ లో సోమవారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో ఉన్న ఇంటర్నల్ రోడ్లను ప్రారంభం చారు. అనంతరం స్థానికులు పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్ తదితర సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ఓం రాజ్, సుస్మిత, చంద్రకాంత్, భానుప్రకాష్, ఆనంద్, నాగేశ్వరరావు, చంద్రకళ, శర్మ, వాణి, సంధ్య, శ్రీమన్నారాయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ సలాం రెస్టారెంట్‌ను ప్రారంభించిన మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ ఆర్ యుబి ప్రక్కన నూతనంగా ఏర్పా టు చేసిన ' గ్రాండ్ సలాం రెస్టారెంట్' ను సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, డివిజన్ కార్పొరే టర్ వై. ప్రేమ్ కుమార్ తో కలిసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతూ, శుచి శుభ్రత, నాణ్యత పాటించినప్పుడే హోటల్ వ్యాపారానికి విని యోగదారుల నుంచి విశేష ఆదరణ లభిస్తుం దన్నారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యో గాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలని సూచించారు. ఇలాంటి వ్యాపారం చేసుకోవ డం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చునన్నారు. ఈ సందర్భంగా ఆయన, హోటల్ నిర్వాహ కులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు షేక్ అజాన్, షేక్ అమాన్ షేక్ ఆదిల్, షేక్ ఆదా యత్, ఎంఏ ముకిమ్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, వెంకటేష్ యాదవ్, బి కె శ్రీనివాస్, సత్యనారాయణ, పోతుల వినోద్ యాదవ్,నయీమ్ ఖాన్, షకీల్, మాజిద్, సయ్యద్ మబ్బు, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కాలనీలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా

### కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకున్న స్థానిక సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం ఆమె డివిజన్ పరిధిలోని గ్రీన్ హీల్స్, ఎంజే కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె, స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హిల్ వ్యూ అపార్ట్మెంట్ వాసులు తమ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ కు వినతిపత్రం ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ చౌదరి, శాంతారామ్, పేరాల సాయిబాబా, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనాడే బహుజనుల కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : వీకే మహేష్ ముదిరాజ్

### మల్కాజిగిరి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్‌ 375వ జయంతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బహుజనుల కోసం దాదాపు 350 ఏళ్ల క్రితమే పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మల్కాజి గిరి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తిని నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో యాదవ నగర్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నిర్వహించిన 375వ జయంతి ఉత్సవాలకు ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఆయ న, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, మల్కాజిగిరి గౌడ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ నాయకు లతో కలిసి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా వీకే మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కుల, మత, జాతి వర్గ బేధా లు లేని సమాజం కోసం ఆనాడే పోరాటం చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆధిపత్య అగ్రకుల ల వారు, బహుజనులను అణగదొక్కుతున్న 17 వ శతాబ్దంలోనే బహుజనుల సంక్షేమం కాంక్షిస్తూ తన స్వీయ సైన్యంతో దక్కన్ పై పోరాడిన గొప్ప వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాముయాదవ్, , గౌడ సంక్షేమ సంఘం నాయకులు, బిసి నాయకులు చింతల మల్లేష్ గౌడ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, టీఎన్ కృష్ణ గౌడ్, జీడీ సత్యనా రాయణ గౌడ్, మేకలరాముయాదవ్, ధనుం జయ, మడిపడిగ జగదీష్ గౌడ్, జీడి నవీన్ గౌడ్, సాయి వెంకటేష్ గౌడ్, కరుణం గోపి, వగ్గ చంద్రశేఖర రావు, జీనికుంట్ల రమేష్ గౌడ్, కాసర్ల నాగరాజు, పిట్టల భాస్కర్, కె.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్‌బి రోడ్ నెంబర్ వన్ సర్వీస్ రోడ్ పై అక్రమ వ్యాపారాలతో ట్రాఫిక్ ఇబ్బందులు

▸▸ సమస్యలను పరిష్కారించాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు.. ▸▸ సమస్య పరిష్కారం కాకుంటే ▸▸ లేదంటే నిరాహార దీక్షకు సిద్ధం.. ▸▸ బిజెపి నేత వినోద్ కుమార్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ లో గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ గారు పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం కూకట్ పల్లి జిహెచ్ఎంసి కార్యాలయం డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రధానంగా నెలల తరబడి వెలగని వీధి దీపాలు, పార్కుల యందు పేరుకు పోతున్న చెత్తాచెదారం, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, పోలింగ్ వ్యవస్థ, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్టలు ముఖ్యంగా సర్వీస్ రోడ్లపై అక్రమ వ్యాపారాలతో ట్రాఫిక్ ఇబ్బందులు వంటి పలు ప్రజాసమస్యలను డిప్యూటీ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికే రెండు పర్యాయాలు వినతి పత్రాలు సమర్పించినా ఎటువంటి చర్యలు లేవనీ.. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. లేదంటే భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, శివ చారి, వెంకటరమణ, సూరిబాబు, ప్రేమ్ కుమార్, సంతోష్, మధు రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీమతి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులందరూ కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలందరికి మీరు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కారం చేసే విధంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు రాములు సాగర్, రామ్ సాగర్, నర్సింగ్ రావు, సత్యనారాయణ, అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి అనిల్,



మరియు సొసైటీ మెంబర్లు పాల్గొన్నారు.

# రూ. 15 లక్షల ప్రైజ్ మనీతో..పికిల్‌బాల్ టోర్నమెంట్ హైదరాబాద్ ఓపెన్ 2025

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ ఆన్ టూర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సూపర్‌స్టార్స్‌తో కలిసి నిర్వహిస్తున్న హైదరాబాద్ ఓపెన్ 2025 ఈ నెల 22 నుంచి 24 వరకు క్రాస్‌కోర్ట్స్, హైదరాబాద్‌లో జరుగనుందనీ నిర్వాహకులు తెలిపారు . రూ. 15 లక్షల ప్రైజ్‌మనీతో 60 విభాగాలు కలిగిన ఈ టోర్నమెంట్ ఇప్పటివరకు హైదరాబాద్‌లో జరిగిన అతి పెద్ద పికిల్‌బాల్ పోటీగా నిలవనుందన్నారు. కేఎల్‌ఓ స్పోర్ట్స్, రకుల్ ప్రీత్‌సింగ్, జాకీ భగ్నానీ మద్దతుతో ముందుకు వెళ్తున్న హైదరాబాద్ సూపర్‌స్టార్స్ ప్రస్తుతం రెండో సీజన్‌లో ఉన్న వరల్డ్ పికిల్‌బాల్ లీగ్‌లో ఒక ఫ్రాంచైజీ జట్టు. తొలి సీజన్‌లో సెమీఫైనల్స్ చేరిన ఈ జట్టు పికిల్‌బాల్ క్రీడను హైదరాబాద్‌లో మరింత ప్రాచుర్యం పొందేలా చేసే దిశగా కృషి చేస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ సూపర్‌స్టార్స్ సహ యజమానులు రకుల్ ప్రీత్‌సింగ్, జాకీ భగ్నానీ మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు ఉత్కంఠభరితమైన పోటీలు జరగనున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో పికిల్‌బాల్ సమాజం మరింత బలపడుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సూపర్‌స్టార్స్ సహ యజమాని, (కేఎల్‌ఓ స్పోర్ట్స్) శ్రీనాథ్ చిట్టూరి మాట్లాడుతూ పికిల్‌బాల్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడమే వరల్డ్ పికిల్‌బాల్ లీగ్‌ను ప్రారంభించిన ప్రధాన ఉద్దేశ్యమన్నారు. హైదరాబాద్ సూపర్‌స్టార్స్ రూపుదిద్దుకునేలా అవకాశం కల్పించినందుకు వరల్డ్ పికిల్‌బాల్ లీగ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ కమ్యూనిటీ నుంచి మాకు వచ్చిన మద్దతు అపారంగా ఉందన్నారు. వరల్డ్ పికిల్బాల్ లీగ్ ఆన్ టూర్‌ను హైదరాబాద్ ఓపెన్‌తో ప్రారంభించడం అత్యుత్తమ మార్గమన్నారు. ఉత్కంఠభరితమైన మూడు రోజుల పికిల్‌బాల్ పోటీలు, ఒక విశాలమైన కమ్యూనిటీ ఒక్కటిగా రావడం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.హైదరాబాద్ ఓపెన్ 2025లో ఇంటర్మీడియేట్, అడ్వాన్స్‌డ్, ప్రొఫెషనల్ స్థాయిలలో మొత్తం 60 విభాగాలు ఉంచడం ద్వారా వినోదాత్మకంగా ఆడే వారు నుండి ప్రొఫెషనల్ పికిల్‌బాల్ క్రీడాకారులు వరకు అందరికీ సమానంగా అవకాశాన్ని కల్పించారు. ఆకర్షణీయమైన ప్రైజ్‌మనీ పికిల్‌బాల్ ఇప్పుడు అనేకమంది క్రీడాకారులకు కెరీర్ ఆప్షన్‌గా మారగలదని సూచిస్తోంది. ఆటగాళ్లందరికీ న్యాయమైన పోటీ వాతావరణం కల్పించడానికి విభాగాలను డి.యు.పి.అర్ రేటింగ్స్ ఆధారంగా సక్రమంగా విభజించారు.



దుర్గా నగర్ కాలనీ పంజాగుట్టలో కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు దుర్గా నగర్ కాలనీలో జిహెచ్ఎంసి ఏఈ చరణ్ తో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి పర్యటించారు. కాలనీలో రోడ్లన్నీ పూర్తిగా శిథిలం అయ్యాయని వర్షాలకు రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నదని వెంటనే నూతన సీసీ రోడ్లు వెయ్యాలని, అప్పటివరకు రోడ్లు రిపేర్లు చేయాలని, పి.విజయ రెడ్డి కి కాలనీ సభ్యులు తెలియజేశారు. వెంటనే నూతన సీసీ రోడ్లకు ఎస్టిమేషన్స్ వేసి ఉన్నతాధికారులకు పంపించాలని, రోడ్లు శాంక్షన్ అయ్యేవరకు రిపేర్లు చేయాలని ఏ ఈ చరణ్ ని కార్పొరేటర్ కోరారు, త్వరితగతిన ఎస్టిమేషన్స్ తో పాటు రిపేర్ పనులు పూర్తి చేయిస్తానని చరణ్ తెలిపారు, కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు జోగా రెడ్డి గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు, మేజర్ న్యూస్/ హైదరాబాద్



కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ లో శ్రీ ఓంకారేశ్వర శివాలయం, భక్త మార్కండేయ దేవాలయం వార్షిక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చంద్రారెడ్డి, ప్రభాకర్ పద్మశాలి, శ్రీకాంత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



గజ్జె పూజ : శివాలయం ఆల్వాల్ ల్లో జోసె ఫైన్ మేరీ నాట్యా గురువు బ్లూమింగ్ డేల్ నాట్యాలయ డైరెక్టర్ ఆధ్వర్యంలో గజ్జె పూజ జరిగింది జోసె ఫైన్ మేరీ కూతురు జోనిత తోపాటు బాలల పేరెంట్స్ పాల్గొన్నారు.గజ్జె పూజలో పాల్గొన్న బాలలకు వీరు ఆశీస్సులు అందించారు.గజ్జె పూజతో నాట్యంలోకి బాలలను వీరు ఆహ్వానించారు.ఈ వేడుక సంప్రదాయంగా పండుగలా జరిగింది.ఈ వివరాలను నాట్య గురువు జోసె ఫైన్ మేరీ జో ని త ఓ ప్రకటన లో తెలిపారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ధన్వంతరి బాధితులకు న్యాయం చేయాలి

### డీ ఎఫ్ ఐ విక్టిమ్స్ ఫోరం కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ కళ్లె డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అధిక వడ్డీలు, పెట్టుబడుల పేరిట బ్రాహ్మణుల నుంచి కోట్లాది రూపాయలు సేకరించి మోసానికి పాల్పడ్డ ధన్వంతరి ట్రస్ట్ ఆస్తులను జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని డీఎఫ్ఐ విక్టిమ్స్ ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్ శర్మ కళ్ళే డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో బాధితులతో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధన్వంతరి ట్రస్ట్ డైరెక్టర్లు కమలాకర్ శర్మ , జయ శ్రీ లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనధికారికంగా 3,000 మంది బాధితుల నుంచి దాదాపు రూ .500 కోట్ల మేర పెట్టుబడుల రూపేనా వసూలు చేసినట్లు చెప్పారు. అనంతరం వారి పెట్టుబడులకు సరైన ఫలితాలను చూపించకుండా తన పేరిట ఆస్తులను కూడబెట్టుకొని తప్పించుకు తిరుగుతున్నట్లుగా తెలిపారు. నాంపల్లి ఎం.ఎస్.జే కోర్టు ఈనెల 26న సంస్థపై నమోదైన కేసు మేరకు తీర్పును వెల్లడించనున్నట్లు తెలిపారు. కోర్టు తీర్పును అనుసరించి విక్టిమ్స్ ఫోరం ఆధ్వర్యంలో బాధితుల పక్షాన తమ సంస్థ ద్వారా భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. 2021 నుంచి ఈ ట్రస్టు అక్రమాలపై దర్యాప్తు జరుపుతున్న సిసిఎస్ కు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని కోరారు. ట్రస్ట్ డైరెక్టర్ల బయలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధితులు తమకు న్యాయం చేయాలంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సమావేశంలో బాధితులు శేషగిరిరావు, కృష్ణమూర్తి, పివి సుబ్రహ్మణ్యం ,జి సాయికుమార్ ,ఛాయాదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆలయ గుడి గోపుర శంకుస్థాపన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి దీనబంధు కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ప్రముఖ యాగ్నికులు శ్రీహరి ఆచార్యుల చేతుల మీదుగా వేదమంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త పద్ధతిలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గోపుర నిర్మాణ ప్రారంభం భక్తులకు ఆనందాన్ని కలిగించిందని, ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘ%శీ% అధ్యక్షుడు మహేందర్ నాయక్, కోశాధికారి ఆవుల రాజు, గిరి, మోహన్ రావు, వెంకటేశ్వర శెట్టి, బాలు, వెంకటయ్య, గణేష్, బసవరాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, కనకరాజు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన వేడుకలను విజయవంతం చేశారు.



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సమాజానికి చేసిన మేలు భావితరాలకు తెలియాల్సి ఉందని బహుజనుల కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

# కాలనీ రెసిడెన్షియల్.. నిర్మాణాలు కమర్షియల్!




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా తయారైంది

**▸▸ కెపిహెచ్‌బి బాలాజీ నగర్ డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు జోరు**

**▸▸ పరిమితికి మించి అంతస్థులు ▸▸ అనుమతులు ఒకోల... నిర్మాణాలు మరోలా**

**▸▸ కాసులు కురిపిస్తున్న కమర్షియల్ బిల్డింగులు**

మూసాపేట్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిస్థితి.. ఇష్టారాజ్యంగా సెల్లార్లు ఆపై ఐదంతస్తుల నిర్మాణాలు.. సెట్ బ్యాక్ లు ఉండవు... రెసిడెన్షియల్ అనుమతులు కమర్షియల్ నిర్మాణాలు.. వర్షం పడితే సెల్లార్లు మునిగిపోతాయి... ముసాపేట్ సర్కిల్ పరిధిలోని కెపిహెచ్బి, బాలాజీ నగర్ రెసిడెన్షియల్ కాలనీలో కొందరు కమర్షియల్ దందకు తెరలేపారు... సామాన్య ప్రజలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసులు బందోబస్తుతో వచ్చి నిర్మాణాలను కూల్చివేస్తారని, కానీ బిల్డర్లు అక్రమంగా నిర్మాణాలు చేపడితే వీరిపై చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. సామాన్యులకు ఒక న్యాయం బిల్డర్లకు ఒక న్యాయమా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనబడటం లేదా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో తాగునీరు, డ్రైనేజీ సమస్యతో పాటు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇలాంటి నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మామూళ్ల మత్తులో ...జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు.. ఈ కమర్షియల్ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది అందిన కాడికి దండుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. అడ్డుకోవాల్సిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ, టీపీఎస్, చైన్ మెన్ లు కలెక్షన్ల పైనే దృష్టి సారించారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అంతేకాకుండా ఈ అక్రమ నిర్మాణలకు కొంతమంది రాజకీయ నేతలు అండగా నిలుస్తున్నారని చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ కమర్షియల్ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ట్రాన్స్‌మిషన్ క్వాలిటీ కంట్రోల్ అధికారులతో సమీక్ష

## జలమండలి ఎండి అశోక్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సోమవారం రోజున ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్ లతో నగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న కృష్ణా, గోదావరి, మంజీరాలతో ఇతర తాగునీటి ప్రాజెక్టులపై ఓ అండ్ ఎమ్, ట్రాన్స్‌మిషన్, క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ... వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున మంచినీరు కలుషితం కాకుండా ఓ అండ్ ఎమ్, ట్రాన్స్‌మిషన్ అధికారులు జాగ్రత్త పడాలని ఎండీ సూచించారు. వర్షాల వల్ల తాగునీటిలో టర్బిడిటీ పెరిగే అవకాశం ఉన్నందున తాగునీటి నాణ్యతపై జలమండలి ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. అలాగే ట్రాన్స్ మిషన్, ట్రీట్ మెంట్ ప్లాంట్స్, వాటర్ క్వాలిటీ, క్లోరినేషన్ వివరాలపై ఎండీ అశోక్ రెడ్డి అధికారులతో చర్చించారు. అలాగే క్వాలిటీ కంట్రోల్ విభాగం అన్ని సెక్షన్లలో మంచినీటి నమూనాలను సేకరించి ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. రెట్టింపు సంఖ్యలో శాంపిళ్లు సేకరించి పరీక్షించిన తర్వాత సరఫరా చేయాలన్నారు. అలాగే బస్తీ ప్రాంతాల్లో కలుషిత మంచినీరు రాకుండా ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టారో, వస్తే ఎలా పరిష్కరిస్తారో ఎండీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు సమిష్టిగామంచినీటి నాణ్యత మీద దృష్టి సారించాలని సూచించారు. అలాగే వర్షకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు రాకుండా, మురికి వాడల్లో క్లోరిన్



మాత్రలను పంపిణీ చేయాలని ఎండీ అధికారులకు సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పంపుహౌజ్ ల మోటార్లు పంపు చేసే క్వాంటిటీకి సంబంధించిన లాగ్ బుక్ లు, పంపుల రిపేర్లు, నిర్వహణ పూర్తి వివరాల రికార్డులు పక్కాగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి పంపుహౌజ్ లలో స్టాండ్ బై మోటార్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ట్రాన్స్ మిషన్ సీజీఎం బ్రిజేష్, జీఎంలు, డీజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలు పరిష్కరించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో కాలనీ వాసులతో కలిసి అవుట్ లెట్ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన,కుంచించుకుపోవడం తో కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైంది అన్నారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.. శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప నాయకులు ఎర్రగడ్ల శ్రీనివాస్ యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ 191ఎన్టీఆర్ కాలనీలో ప్రవీణ్, వీర స్వామిల నూతన గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గృహంతో తలపట్టిన అన్ని పనులలో విజయం సాధించాలని ఆశిస్తూ.. నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 191ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ దత్తు, మాజీ ప్రెసిడెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు వలయంలో హయత్ నగర్ ఆర్టీసీ బస్టాండ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగించే హయత్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూ ఉంది. బస్టాండ్ ఎదుట మోకాళ్ళ లోతులో గుంతలు ఏర్పడగా, విషయమై పలుమార్లు వివిధ పత్రికలు, చానల్లో ప్రచురితమైన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పుడు మరో సమస్య బస్ స్టాప్ కి తప్పడం లేదు. గత నాలుగైదు రోజులుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మరుగుదొడ్లకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు, మహిళా కండక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్లకు అవసరమయ్యే నీటి సరఫరా లేకపోవడంతో మూసివేశారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు, ఆర్టీసీ సిబ్బంది కోరుతున్నారు.




సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072